
ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY



# ఉమ్మడి నల్గొండ జిల్లా

సోమవారం 17-08-2026 | పేజీలు :08

## సిపిఆర్ చేస్తూ ప్రాణాలు కాపాడిన 108 సిబ్బంది

**మునుగోడు ఆగస్ట్ 16(విజన్ ఆంధ్ర)**



మునుగోడు మండల కేంద్రం చండూర్ రోడ్ కెనరా బ్యాంకు వద్ద ఉదయం ఏడున్నర గంటలకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేస్తుండగా ముజామిల్ అనే వ్యక్తి బీహార్ నివాసి 11 కేవీ విద్యుత్ తీగలు తాకి కరెంట్ షాకుకి గురయ్యాడు సంఘటన స్థలంలో ఉన్నవారు 108కి సమాచారం అందించగా అంబులెన్స్ సిబ్బంది వెంటనే స్పందించి సంఘటన స్థలానికి వెళ్లిముజామిల్క్షతగాత్రుని ఆగిపోయిన గుండెను సిపిఆర్ చేస్తూ ప్రాణాలు కాపాడి అత్యాధునిక పరికరాలతో అంబులెన్స్ లో ప్రధమ చికిత్స అందిస్తూ మెరుగైన వైద్యం కోసం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, ఆపద సమయంలో ఆపద్బాంధవుడిలా ప్రాణాలు కాపాడిన 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నల్లగంటి వరప్రసాద్, పైలట్ ఎస్కే మునీర్ నీ పట్టణ గ్రామ పెద్దలు, అభినందించారు.

## అలరించిన ఉచిత పౌరాణిక నాటక ప్రదర్శన

**మేళ్ళ చెరువు. ఆగష్టు 16( విజన్ ఆంధ్ర):**



80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ ప్రభుత్వం వారి సౌజన్యంతో వీరమణి నాట్య కళా మండలి( రి.నెం.593/2024) వారి ఆధ్వర్యంలో మేళ్లచెరువు గ్రామ పంచాయతీ నందు సత్యహరిచంద్ర ఉచితపౌరాణిక నాటికను ప్రదర్శించడం జరిగినది. ఈగొప్ప పౌరాణిక నాటికలో వివిధ పాత్రలలో నటించిన కళాకారులు పాత్రల యందు పరకాయ ప్రవేశం చేసినట్లుగా చూపురులను ఆకట్టుకుంది. కళాభిమానులను మంత్ర ముగ్ధులను చేశారు. ఈ సందర్భంగా పలువురు కళాభిమానులు, కళాపోషకులు వారికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వీరమణి నాట్య కళా మండలి కమిటీ వారు మాట్లాడుతూ, మాకు ఈ పౌరాణిక నాటిక ప్రదర్శించుటకు అన్ని విధాల ప్రోత్సాహం అందించిన పెద్దలకు, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## మహిళా సాధికారతకు 'ఇందిరమ్మ' భరోసా

### ఇందిరమ్మ కుట్టు మిషన్లతో మహిళలకు ఆర్థిక భరోసా! 23వ వార్డులో అర్హులైన బీసీ మహిళలు సద్వినియోగం చేసుకోవాలి :కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్

**భువనగిరి, జూన్ 16 (విజన్ ఆంధ్ర):**

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, స్వయం ఉపాధి దిశగా ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు' పథకాన్ని అర్హులైన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని 23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత - జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పిలుపునిచ్చారు. 23వ వార్డు పరిధిలోని వివిధ కాలనీల్లో నివసిస్తున్న అర్హులైన బీసీ మహిళలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రభుత్వం రూ.12 వేల విలువైన ఆటోమేటిక్ కుట్టు మిషన్‌ను 100 శాతం సబ్సిడీపై ఉచితంగా అందించడం ద్వారా మహిళల కు ఇంటి వద్దే ఉపాధి కల్పించే దిశగా కీలక అడుగు వేసిందన్నారు. కుట్టు వృత్తిపై ఆసక్తి ఉన్న మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పింఛన్లు, గృహజ్యోతి, స్మార్ట్ రేషన్ కార్డులు తదితర సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పూజితజహంగీర్ తెలిపారు. పేదలు, మహిళలు, వృద్ధులు, నిరుపేద కుటుంబా లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆర్థికంగా అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకంతో మహిళలకు ఉపాధి - చేయూత పింఛన్‌తోవృద్ధులకు భరోసా-గృహజ్యోతితో విద్యుత్ భారానికి ఊరట - స్మార్ట్ రేషన్ కార్డుతో పేద కుటుంబాలకు నిత్యావసర భద్రత లభించేలా సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు. 23వ వార్డులో అర్హత ఉన్న మహిళలు కుట్టు మిషన్ల పథకంతో పాటు తమకు వర్తించే



ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలను కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అవసరమైన పత్రాలతో సంబంధిత అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన ఒక్క కుటుంబం కూడా ప్రభుత్వ సంక్షేమానికి దూరం కాకుండా తన వంతు సహకారం అందిస్తానని కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్ తెలిపారు .వారి వెంట వార్డ్ ఆఫీసర్ బూక్య అనిల్ నాయక్, బర్రె క్రాంతి ఉన్నారు.

## బోనాల పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి





**సూర్యాపేట, ఆగస్టు 16 (విజన్ ఆంధ్ర)**

ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో సూర్యాపేట ప్రజలకు సుఖసంతోషాలు కలగాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదిత, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ లు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పలు ముత్యాలమ్మ దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ25వ వార్డులో కృష్ణటాకీస్ సమీపంలోని శ్రీ ఊర ముత్యాలమ్మ దేవాలయం, 48వ వార్డులోని కోట మైసమ్మ దేవాలయం, 16వ వార్డులోని బేచిరాగ్‌మదారం శ్రీ ముత్యాలమ్మదేవాలయం, 1వ వార్డులోని ముత్యాలమ్మ తల్లి దేవాలయం, 2వ వార్డులోని ముత్యాలమ్మ తల్లి దేవాలయాలను వారు సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. బోనాల పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, జిల్లా యువజన అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, మాజీ జెడ్పీటిసి చింతమల్ల రమేష్, అబ్దుల్ రహీం, కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, కొండపల్లి దిలీప్ రెడ్డి, మన్నెం అరుణ మల్లేష్, గుణగంటి హేమ సతీష్, కోడి శిరీష శివ, జహీర్, తన్వీర్ హుస్సేన్, చెంచాల మణిలత శ్రీనివాస్, బానోతు సైదులు, శ్రీ దండు మైసమ్మ దేవాలయ చైర్మన్ తంగేళ్ల కర్ణాకర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆలేటి మాణిక్యం, నరేందర్ నాయుడు, చెంచాల నిఖిల్ నాయుడు, 25వ వార్డు శ్రీ ఊర ముత్యాలమ్మ దేవాలయ అధ్యక్షుడు సారగండ్ల రాములు, కమిటీ సభ్యులు, 48వ వార్డు కోట మైసమ్మ దేవాలయ చైర్మన్ ఇండ్ల వీరయ్య, కమిటీ సభ్యులు ఈర్ల వాసు, ఎలగందుల లక్ష్మీనారాయణ, కోల నిరంజన్, మారిపెద్ది లక్ష్మయ్య, ఇండ్ల శ్రీధర్, సారగండ్ల శ్రీను, గండు మిన్నయ్య, అర్చకులు శ్రీనివాస చార్యులు పాల్గొన్నారు. 16వ వార్డు బేచిరాగ్ మదారం శ్రీ ముత్యాలమ్మ దేవాలయ అధ్యక్షుడు వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎర్రం శెట్టి ఉపేందర్, ఉపాధ్యక్షులు గడ్డం ప్రతాప్‌రెడ్డి, (మిగతావార్త 2వ పేజీలో )

## యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

**మునగాల, ఆగస్టు 16 (విజన్ ఆంధ్ర):**



నిరుద్యోగ యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని పోటీ పరీక్షలకు సన్నద్ధమై ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని రిటైర్డ్ జిల్లా గ్రంథాలయ అధికారి శ్యామ్‌సుందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మునగాల మండల పరిధిలోని గూడెం గ్రామంలోని గ్రంథాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని పుస్తకాలు, పత్రికలను పరిశీలించి పాఠకులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం 7 వేల ఉద్యోగ పోస్టులను మంజూరు చేసిందని తెలిపారు. అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకుని కష్టపడిచదివి ప్రభుత్వఉద్యోగాలు సాధించాలని యువతకు సూచించారు. గ్రంథాలయాల్లో లభించే పుస్తకాలు, దినపత్రికలు, పోటీ పరీక్షల మెటీరియల్‌ను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు జెట్టి వీరారెడ్డి, బోళ్ల ప్రతాపరెడ్డి, పాఠకులు రెడ్డిమళ్ల నాగరాజు, పూజ విజయ్, ఏనుగుల శంకర్రావు, మండవ సతీష్, రణబోతు నాగిరెడ్డి, లైబ్రేరియన్ మొలుగూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## డల్లాస్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ చామల

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 16 విజన్ ఆంధ్ర**



భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని డల్లాస్‌లో ఇండియా అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని, అమెరికాలోని భారతీయ సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశం ఇక కేవలం ప్రాచీన వారసత్వానికి నిలయంగా మాత్రమే కాకుండా, సాంకేతికత, ఆర్థిక స్థిరత్వం, ఆవిష్కరణల్లో ప్రపంచ శక్తిగా ఎదిగింది" అని అన్నారు. డిజిటల్ పరివర్తనలో ముందంజ వేయడం నుంచి అంతరిక్ష పరిశోధనలో కొత్త శిఖరాలను అధిరోహించడం వరకు, 21వ శతాబ్దాన్ని తీర్చిదిద్దడంలో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. విదేశాల్లో నివసిస్తున్న భారతీయులు దేశానికి గర్వకారణమని, ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి నిజమైన బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మీరు విదేశాల్లో ప్రతి పండుగను జరుపుకునే విధానం, మీ పిల్లలకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను అందించే తీరు, మీరు నడిపిస్తున్న ప్రతి వ్యాపార ప్రయాణం ద్వారా ప్రపంచవ్యాప్తంగా భారతదేశ స్ఫూర్తిని సజీవంగా ఉంచుతున్నారు. మీ విజయం భారతదేశ గర్వం" అని ఎంపీ అన్నారు. అమెరికాలో భారతీయ సమాజం ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక రంగాల్లో అందిస్తున్న సేవలను ఆయన అభినందించారు. భారతదేశంతో తమ బలమైన అనుబంధాన్ని కొనసాగిస్తూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటు తున్న ప్రవాస భారతీయుల పాత్రను కొనియాడారు. ఈ కార్యక్ర మానికి పలువురు ప్రముఖ ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు: డి.సి. మంజునాథ్, భారత కాన్సుల్ జనరల్, మాట్ షాహీన్, టెక్సాస్ స్టేట్ ప్రతినిధి, మార్క్ హిల్, ఫ్రిస్కో మేయర్, అమీర్ ఒమర్, రిచర్డ్సన్ మేయర్, జిమ్ రాస్, ఆర్లింగ్టన్ మేయర్, ఆండ్రూ సోమర్‌మన్, డల్లాస్ కౌంటీ కమిషనర్, డిస్ట్రిక్ట్--2 పాల్గొన్నారు ఈ సందర్భంగా డల్లాస్‌లోని భారతీయ సమాజానికి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.

## ఆర్‌వీఎస్‌పీ 9వ వార్షికోత్సవ సంబరాలు

**పెన్ పహాడ్, ఆగస్టు 16 ( విజన్ ఆంధ్ర):**



రాష్ట్ర విద్యార్థి సేన పరిషత్ (ఆర్‌వీఎస్‌పీ) ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో ఆవిర్భావ దినోత్సవ సంబరాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్‌వీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు మామిడి శోభన్ బాబు గౌడ్ హాజరై, సంఘం జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. అనంతరం జరిగిన సభలో రాష్ట్ర అధ్యక్షులు మామిడి శోభన్ బాబు గౌడ్ మాట్లాడుతూ.. గత తొమ్మిదేళ్లుగా విద్యార్థుల హక్కుల సాధన కోసం, విద్యా రంగంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారం కోసం ఆర్‌వీఎస్‌పీ నిరంతరం పోరాడుతోందని గుర్తుచేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతుల కల్పన, ఫీజుల నియంత్రణ, సకాలంలో స్కాలర్‌షిప్‌ల విడుదల వంటి అనేక అంశాలపై రాజీలేని పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించామని వివరించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని, నిరుద్యోగ సమస్యలపై కూడా ఉధృతమైన ఉద్యమాలు చేపడతామని ఆయన పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఆర్‌వీఎస్‌పీ ముఖ్య నాయకులు ఆర్ వి ఎస్ పి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లోజు శివకృష్ణ,జిల్లా అధ్యక్షులు దేశ గాని నరేష్, మండల పదాధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గొంగిడి సునీత జన్మదిన వేడుకలు

**రాజాపేట, ఆగస్టు 16 విజన్ ఆంధ్ర:**



అన్ని వర్గాల ప్రజలు కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం గద్దెనెక్కిన రోజు నుండే ప్రజల ఇబ్బందులు మొదలయ్యాయని రాజపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేం దర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని రాజపేట మండల కేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహము ముందు వేడుకలు ఘనంగా నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు అనంతరం ఆసుపత్రులలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరు మలేష్, రాజపేట మండల బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూ దన్ రెడ్డి జలసాధన సమితి కన్వీనర్ ఎర్రగోకుల జశ్వంత్, మదర్ డైరీ డైరెక్టర్, పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, మహిళా నాయకు రాలు రమాదేవి సింగిల్ విండో వైస్ చైర్మన్ మాజీ కాకల్ల ఉపేందర్ డైరెక్టర్ నాగరాజ్ కూతురు లింగం, మండల పార్టీ ఉపాధ్యక్షులు బేగంపేట మాజీ ఎంపీటీసీ బోగ హరినాథ్, యాదగిరి గౌడ్ వెంకన్న, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య, కరీం, నర్సా పురం మాజీ సర్పంచి గోపిరెడ్డి, మొగిలి నాగరాజ్, నర్సాపురం గ్రామ శాఖ అధ్యక్షులు ఎమ్మా భాస్కర్, మండల సోషల్ మీడియా కన్వీనర్ గంధ మల్ల సురేష్, బాలకృష్ణ, చెరుకు కనకయ్య, రాములు నాయక్, లక్ష్మణ్ నాయక్, బోనాల వెంకటేష్, సింగారం మాజీ సర్పంచ్ కర్ల కరుణాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, బొందుగుల ఉపసర్పంచ్ ఎండి ఆబిద్, ఉపేందర్, ఉప్పలయ్య, కిష్టయ్య, రమేష్, ఉప సర్పంచ్ రెడ్డబోయిన కవిత రాజు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కండువాలు ధరించి మిఠాయి పంపిణీ చేస్తూ నినాదాలు చేశారు. గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా మొదటగా బిఆర్ఎస్ మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి కుమారుడు ఎడ్ల నరేష్ రెడ్డి జన్మదినం కావడంతో స్వీటును తిరుమలేష్ అందజేశారు.

## కామ్రేడ్ బహుదొడ్డి స్వరాజ్యం జీవితం ఆదర్శం

**మునగాల ఆగస్టు 16 (విజన్ ఆంధ్ర)**




తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంతో పాటు ప్రజా ఉద్యమాల్లో బహు దొడ్డి స్వరాజ్యం కుటుంబం పోషించిన పాత్ర చిరస్మరణీయమని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ములకలపల్లి రాములు అన్నారు. ఆదివారం కొక్కిరేణిలో స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ ధనిక రైతు కుటుంబంలో జన్మించిన స్వరాజ్యం పేదలు, దళితులు, బలహీనవర్గాల పక్షాన నిలిచారని తెలిపారు. కమ్యూనిస్టు, మార్క్సిస్టు ఉద్యమాలపై అణచివేత కొనసాగిన సమయంలో ఆమె ఇల్లు ఉద్యమకారులకు ఆశ్రయ కేంద్రంగా ఉండేదన్నారు. నాయకులు, కార్యకర్తలకు ఆశ్రయం కల్పించడంతో పాటు తన ఇంటినే భోజనశాలగా మార్చి ఉద్యమానికి అండగా నిలిచారని గుర్తుచేశారు. సీపీఎం రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేసిన స్వరాజ్యం జీవితం నేటి తరానికి ఆదర్శమన్నారు. ఆమె మృతి పార్టీ ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సర్పంచ్ దాసరి శ్రీను, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎం.ముత్యాలు, గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు, మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, మాజీ ఉపసర్పంచులు రావులపెంట బ్రహ్మం, రేఖ లింగయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ నిడిగొండ సాంబయ్య, డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు వట్టేపు చిన్న సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

గౌరవ అధ్యక్షుడు వల్దాస్ ఏడుకొండలు, కోశాధికారి ఆకారపు పరిపూర్ణచారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ వల్దాస్ రాజీవ్, కొమరాజు శివ, సాయి, వెంకటయ్య, గజ్జల రవీందర్, మంతా నాయక్, హనుమంతరావు, నాగమ్మ, మాజీ కౌన్సిలర్ సలిగంటి వీరేందర్, ఉపేందర్, శివ, నవీన్‌కుమార్‌రెడ్డి, కోటేశ్వరరావు, విజయ్,1వ వార్డు ముత్యాలమ్మ దేవాలయ అధ్యక్షుడు రావులకొల్లు మల్లేష్, కోశాధికారి రాంబాబు, ప్రధాన కార్యదర్శి రావులకొల్లు మల్లయ్య, కమిటీ సభ్యులు బూర సైదులు, బూర శేఖర్, మనోహర్, సురేష్, శివమణి, లక్ష్మయ్య, దయాకర్, రవి, లింగయ్య, ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీ పోటీల్లో కంది భజరంగ్ ప్రసాద్ ప్రతిభ

**రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీలలో ద్వితీయ బహుమతి**

**ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా గౌరవం**

**జాతీయ,రాష్ట్ర స్థాయిలో 82 అవార్డులతో అరుదైన గుర్తింపు.**

**నల్లగొండ,ఆగస్టు 16(విజన్ ఆంధ్ర):**



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీలలో నల్లగొండ జిల్లా సాక్షి సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కంది భజరంగ్ ప్రసాద్ ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. ఆయన ప్రతిభకు గుర్తింపుగా ద్వితీయ బహుమతితో పాటు నగదు పురస్కారాన్ని ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగాఅందజేయనున్నట్లు తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు ఏ.గంగాధర్,ప్రధాన కార్యదర్శి కే.ఎన్.హరి తెలిపారు.

**కెమెరాలో సామాజిక స్పృహ..**

ఫోటో జర్నలిజం రంగంలో కంది భజరంగ్ ప్రసాద్ అందిస్తున్న సేవలు అందరికీ ఆదర్శం. ఆయన తీసిన ఛాయాచిత్రాల్లో సామాజిక స్పృహ, సృజనా త్మకత, సమకాలీన అంశాలను కళ్లకు కట్టినట్లు ఆవిష్కరించే నైపుణ్యం స్పష్టంగా కనిపిస్తుంది. వార్తా సంఘటనలను కేవలం చిత్రాలుగా కాకుండా,వాటి వెనుక ఉన్న భావాన్ని, సమస్యను,ప్రజల జీవన పరిస్థి తులను ప్రతిబింబించేలా ఆయన ఫోటోలు ఉండటం విశేషం."ఒక ఫోటో లో ఒక సంఘటనను మాత్రమే కాకుండా,ఆ సంఘటనకు సంబంధించిన పూర్తి భావోద్వేగాన్ని ప్రేక్షకులకు అందించడమే మంచి ఫోటో జర్నలిజం"అనే సూత్రాన్ని ఆయన తన పనిలో నిరూపిస్తున్నారు.

**82 అవార్డులతో అరుదైన ఘనత..**

కంది భజరంగ్ ప్రసాద్ ఇప్పటికే ఫోటో జర్నలిజం రంగంలో తనదైన ముద్ర వేసుకున్నారు. ఇప్పటివరకు జాతీయ,రాష్ట్ర స్థాయిలోమొత్తం 82 అవార్డులుసాధించడం అరుదైన ఘనత. వివిధ సామాజిక,రాజకీయ, సాంస్కృ తిక,ప్రజా సమస్యలకు సంబంధించిన సంఘటనలను తన కెమెరాలో బంధిస్తూ ఎన్నో సందర్భాల్లో ప్రశంసలు,పురస్కారాలు అందుకున్నారు. ఆయన సాధించిన 82 అవార్డులు ఫోటోగ్రఫీ పట్ల ఆయనకున్న అంకితభావానికి,వృత్తి నైపుణ్యానికి నిదర్శనంగా పలువురు పేర్కొన్నారు.

**అభినందనల వెల్లువ..**

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించడంతో కంది భజరంగ్ ప్రసాద్‌కు జర్నలిస్టు లు,ఫోటో జర్నలిస్టులు,వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు అభినంద నలు తెలిపారు. "జాతీయ,రాష్ట్ర స్థాయిలో 82 అవార్డులు సాధిస్తూ నల ్లగొండ జిల్లాకు,ఫోటో జర్నలిజం రంగానికి గుర్తింపు తీసుకురావడం అభి నందనీయం"అని పలువురు కొనియాడారు. ఈసందర్భంగా కంది భజరంగ్ ప్రసాద్ మాట్లాడుతూ, "ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా లభి స్తున్న ఈపురస్కారం నాఫోటో జర్నలిజం ప్రయాణంలోమరింత ప్రోత్సా హాన్ని అందిస్తుంది. భవిష్యత్‌లో మరింత నాణ్యమైన, సామాజిక స్పృహ కలి గిన ఛాయాచిత్రాలను అందించేందుకు ఇది స్ఫూర్తినిస్తుంది"అని తెలిపారు.

## శ్రీశైలంలో మల్లన్న సన్నిధిలో వార్డు సభ్యులు

**యాదగిరిగుట్ట, ఆగస్టు 16 (విజన్ ఆంధ్ర)**



శ్రీశైలం శ్రీ మల్లికార్జున స్వామివారిని యాదగిరిగుట్ట మండలం సాదువెల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు డొంకెన బాలరాజు గౌడ్,గణేష్ గౌడ్, ఈడెం రామకృష్ణ ఆదివారం భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భం గా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్ర మాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ.. శ్రీ మల్లికార్జున స్వామివారి దర్శనం ఎంతో ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందన్నారు. స్వామివారి కృపతో సాదువెల్లి గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం ఆలయ పరిసరాలను సందర్శించారు. స్వామివారి దర్శించుకున్న వారిలో బాలకృష్ణ,ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## శునకంపై వీడని మమకారం

**మునగాల, ఆగస్టు 16 (విజన్ ఆంధ్ర):**



పెంపుడు శునకంపై తమకున్న ఆప్యాయతను చాటుకుంటూ మునగాల మండల కేంద్రంలో ఓ కుటుంబం వినూత్నంగా ప్రథమ వర్ధంతి వేడుకలను నిర్వహించింది. పూర్తి వివరాలలోకి వెళితే మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే సామేలు-జయమ్మ లు తమ కుటుంబంలో సభ్యుడిగా భావించి 14 ఏళ్ల పాటు అల్లారుముద్దుగా పెంచుకున్న 'లక్కీ' అనే పెంపుడు శునకం గతేడాది మృతి చెందగా, దాని జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు ఆదివారం ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. లక్కీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కుటుంబ సభ్యులు, ఆత్మశాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం బంధుమిత్రులు, స్థానికుల సమక్షంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పెంపుడు జంతువులపై ప్రేమ, అనుబంధానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. లక్కీ తమ కుటుంబంలో ఒక సభ్యుడిలా మెలిగేదని, దాని జ్ఞాపకాలు ఎప్పటికీ తమతోనే ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, స్థానికులు పాల్గొని లక్కీకి నివాళులర్పించారు.

## నేటి నుండి మండలంలో గ్రీవెన్స్

## 18 శాఖల అధికారులు హాజరు కావాలి

## అర్జీలు సెట్టవాయి జిరాక ఎంట చుకవాలి

**రాజాపేట, ఆగస్టు 16 విజన్ ఆంధ్ర:**

ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం మండల స్థాయిలో సోమవారం నుండి ప్రారంభమవుతున్నట్లు నోడల్ అధికారి ఎంపీడీవో కూతల నాగవేణి వివరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గ్రీవెన్స్ సందర్భంగా దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలోని 18 శాఖల అధికారులు గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొంటారని నేరుగా వారికి దరఖాస్తులు అందుతాయని చెప్పారు. దరఖాస్తుదారుడు దరఖాస్తు కాగితంతో పాటు జిరాక్స్ ను వెంట తెచ్చుకోవాలని కోరారు. ప్రతి దరఖాస్తును నమోదు చేసుకొని పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు ఎంపీడీవో చెప్పారు.

## భవిష్యత్తు తరాలకు వడ్డెర గోపన్న చరిత్ర తెలపాలి

**రాజాపేట, ఆగస్టు 16 విజన్ ఆంధ్ర:**



భవిష్యత్తు తరాలకు కూడా వడ్డెర ఓబన్న చరిత్రను తెలిపేందుకు కృషి చేస్తున్నట్లు అందులో భాగంగా విగ్రహ ప్రతిష్ట ఏర్పాటు చేస్తున్నట్లు రాజా పేట వడ్డెర సంగం అధ్యక్షులు గొల్లెన స్వామి తెలిపారు. ఆదివారం రాజాపేట లో వడ్డెర ఓబన్న విగ్రహ ప్రతిష్టాత్మక కోసం గొల్లెన స్వామి అధ్యక్షున సమక్షంలో భూమి పూజ జరిగినది. ముఖ్య నాయకులు రాజాపేట సర్పం చ్ కోయ మధు , ఉపసర్పంచ్ నెమిల కేదార్, పిఏసిఎస్ చైర్మన్ నెమిల మహేందర్ గౌడ్, వడ్డెర కులపెద్దలు వడ్డే ఓబన్న మండల అధ్యక్షుడు గొల్లెన శ్రీను దూదివెంకటపురం ఉపసర్పంచ్ ఇర్గదిండ్ల వెంకటేష్ సోమారం సర్పంచ్ గొలుసుల అనుషయాకుబ్ చల్లూరు ఉపసర్పంచ్ బొంత సుధాకర్, పెద్ద వెంకటయ్య కృష్ణ బి. ఐలయ్య కె దశరథ పి. శ్రీను రాజు బి ప్రశాంత్ పి కర్ణాకర్ నర్సింహ ఇ నర్సింహ జి రామయ్య నర్సింహ ఐలయ్య సోములు రవి మహేష్ నరేష్ సురేష్ ప్రశాంత్ ఇ మల్లయ్య నర్సయ్య రవి యాదగిరి విష్ణు శేఖర్ ఓ లక్ష్మణ్ పి రమేష్ కులస్తులు పాల్గొన్నారు.

## పెన్‌పహాడ్‌లో 'నేడు ప్రజావాణి'

**పెన్‌పహాడ్, ఆగస్టు 16 ( విజన్ ఆంధ్ర ):**



జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశాల ప్రకారం మండల కేంద్రంలో నేటి సోమవారం నుంచి 'ప్రజావాణి' కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు మండల పరిషత్ అధికారి ఏ. జానయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమ వారం మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు అందరూ తప్పనిసరిగా పాల్గొంటారని వెల్లడించారు. తహశీల్దార్, ఎంపీడీవో, మండల వ్యవసాయ అధికారి , పంచాయతీ కార్యదర్శులు, విద్యుత్, పోలీస్ శాఖల అధికారులు స్థానికంగా అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిశీలిస్తారని తెలిపారు. మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, తాగునీరు ఇతర పౌర సమస్యలపై దరఖాస్తుల రూపంలో ఫిర్యాదులు సమర్పించి పరిష్కరించుకోవచ్చని సూచించారు. ప్రజా సమస్యల త్వరిత గతిన పరిష్కారమే ధ్యేయంగా ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, కావున మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జానయ్య కోరారు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే కిశోర్ కుమార్ పరామర్శ

**అడ్డగూడూరు, ఆగస్టు 16 (విజన్ ఆంధ్ర):**



మండల కేంద్రానికి చెందిన బాలెంల మల్లిస్వామి, కురిమిల్ల యాదగిరి ఇటీవల మరణించగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ పరామర్శించి మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంజయ్య, పట్టణ అధ్యక్షుడు నాగులపెల్లి దేవగిరి, బీఆర్ఎస్ నాయకులు జనార్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బాబు, సైదులు, పరమేశ్, రవి, బీరప్ప, నర్సిరెడ్డి, అరవింద్, అవినాష్, పరశురామ్, మహేశ్, మత్యగిరి పాల్గొన్నారు.

## నీటి సంరక్షణే మన ప్రథమ కర్తవ్యం

**నడిగూడెం, ఆగస్టు 16 (విజన్ ఆంధ్ర):**




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మండల పరిధిలోని వల్లాపురం గ్రామంలో హర్ ఘర్ జల్ అర్పాన్ దివాస్' జల దినోత్సవం,కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కేశగాని సరిత లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.డబ్ల్యూ.ఎస్.ఏఈ సతీష్ తమ సిబ్బందితో కలిసి గ్రామంలో తాగునీటి ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. బోర్ వెల్ నీరు, ఆర్వో నీరు మరియు మిషన్ భగీరథ తాగునీటికి మధ్య ఉన్న తేడాలను ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా గ్రామస్తులకు చూపించారు. పరిశుభ్రమైన మిషన్ భగీరథ నీటిని మాత్రమే వినియోగించడం వల్ల సురక్షితమైన ఆరోగ్యం లభిస్తుంది. ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని, భావి తరాల కోసం నీటి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ప్రతి ఒక్కరూ నీటి విలువను గుర్తించి పొదుపుగా వినియోగించాలి. అనవసరంగా నీటిని వృథా చేయ కుండా నీటి సంరక్షణ పద్ధతులను అలవాటు చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రణబోతు మల్లారెడ్డి, ఉప సర్పంచ్ కోట చంద్రశేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు, విద్యా కమిటీ చైర్మన్ మైనంపాటి ఉపేంద్రమ్మ, పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీబీనగర్ గ్రామ సర్పంచ్

**బీబీనగర్, ఆగస్టు 16 (విజన్ ఆంధ్ర)**



బీబీనగర్ గ్రామానికి చెందిన శ్రీ దండబోయిన అండలు - శ్రీశైలం యాదవ్ కుమార్తె భవ్యశ్రీ - నవీన్ యాదవ్ ల వివాహ వేడుకకు హాజరై, నూతన జంటను ఆశీర్వదించిన బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ . ఈ వేడుకలో వార్డు సభ్యులు బుర్రి సుదర్శన్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు,పంజాల సదానంద గౌడ్,పొట్ట వెంకటేష్, వీరస్వామి,ఐలారెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ టౌన్ అధ్యక్షునిగా ఊదరి రాకేష్ ఎన్నిక

**చౌటుప్పల్, ఆగస్టు 16 విజన్ ఆంధ్ర :**



పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ఆధ్వర్యంలో గ్రామ కమిటీల నిర్మాణం జరుగుతుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం కూడా గత 30 సంవత్సరాలుగా నిరంతరం ఉద్యమం చేసి చివరకు తమ లక్ష్యాన్ని సాధించామని ఎమ్మార్పీఎస్ నాయకులు బోయ లింగస్వామి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు లింగరెడ్డి గూడెం లో ఎమ్మార్పీఎస్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలోనూతన అధ్యక్షుడిగా ఊదరి రాకేష్,ఉపాధ్యక్షుడిగా ఆరుట్ల చందు, ప్రధాన కార్యదర్శిగా ఊదరి రాకేష్,కార్యదర్శిగా పుర్రు వంశీ,సాంస్కృతిక కార్యదర్శిగా బోదుల సాయి కుమార్ లను ఎన్నుకోవడం జరిగింది. చౌటుప్పల్ టౌన్ అధ్యక్షునిగా ఊదరి రాకేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టుల ఫోరం మండల అధ్యక్షుడు ఆరుట్ల లింగస్వామి,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోదుల లింగస్వామి,బోదుల స్వామి,బోదుల గణేష్,ఆరుట్ల చందు, పాల్గొన్నారు.

## ప్రభుత్వం నగదు బదిలీ పథకాన్ని వెంటనే ప్రవేశపెట్టాలి

**భువనగిరి జూన్ 16(విజన్ ఆంధ్ర):**




నగదు బదిలీ పథకాన్ని ప్రభుత్వం వెంటనే ప్రవేశపెట్టి సబ్సిడీపై గొర్రెలు పంపిణీ చేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి దయ్యాల నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని అనాజిపురం, నాగిరెడ్డిపల్లి, వీరవెల్లి, రాయగిరి గ్రామాలలో 4 వ రాష్ట్ర మహాసభ ఆగస్టు 22, 23, 24 తేదీలలో చెంగిచెర్లలో జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించి, జీఎంపీఎస్ సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గొర్రెల మేకల పెంకుందారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల నరసింహ మాట్లాడుతూ గొర్రెల మేకల పెంపకందారుల సంఘం ఏర్పడి 30 సంవత్సరాలు పూర్తయిందని ఈ సందర్భంగా నిర్వహించే 4 వ రాష్ట్ర మహాసభలు ఆగస్టు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా చెంగచెర్ల లో నిర్వహిస్తున్నామని అన్నారు. 1995 సంవత్సరంలో సంఘం ఏర్పడిందని, వాటి నుంచి నేటి వరకు అనేక పోరాటాలు చేసి, ముఖ్యంగా తుమ్మ చెట్లపై గొర్ల కాపరులకు హక్కు కల్పించే 1016 జీవో, మేతకు ప్రభుత్వ భూములు కేటాయించాలని 559 జీవో సాధించినట్లు తెలిపారు. గొర్రెలకు ఉచితంగా మందులు పంపిణీ చేసేందుకు కృషి చేసిందన్నారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకంలో గొల్ల, కురుమ యువతకు గొర్ల ఫామ్ షెడ్, గొర్రెల కొనుగోలు కోసం నేషనల్ లైవ్ స్టాక్ లో ప్రత్యేకంగా రాయితీ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపందారుల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దేవునూరి బాలయ్య, పాక జహంగీర్, జిల్లా సహాయ కార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ, గంగనబోయిన పాండు, కడారి కృష్ణ, దయ్యాల మహేష్, తెలజురి రాములు యాదవ్, రేగు మహేష్, తోటకూర అశోక్, జెట్టా శ్రీనివాస్, మోటే ఉప్పలయ్య, రేగు శ్రీశైలం, కడారి పోషాలు, మన్నెబోయిన రాజలింగం, కొత్త శ్రీశైలం, చిన్న మల్లయ్య, మల్లె బోయిన బాలరాజు, బాత్కా అశోక్, శ్రీరామ్ శరత్, ముద్ద మారయ్య, కొత్త మల్లేష్, గుండెబోయిన శ్రీశైలం, ఐలయ్య, వెంకటేష్, అలివేలు, పద్మ, లక్ష్మి గొర్ల కాపరులు పాల్గొన్నారు.

## మృతునికుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

**బీబీనగర్, ఆగస్టు 16 (విజన్ ఆంధ్ర)**



గుర్రాల దండి గ్రామపంచాయతీ పరిధి లో గుర్రాల దండిచెందిన వంగూరి నరసింహ గారు అనారోగ్యం కారణంగా స్వర్గస్తులయ్యారు. కావున వారి కుటుంబానికి గోలి ప్రణీత పింగళ రెడ్డి ద్వారా ఆర్థిక సాయం గా 5000 రూపాయలు నగదు అందజేశారు. ఇట్టి కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మూడవత్ గోపి నాయక్,ఉప్ప సర్పంచ్ శ్రీను నాయక్, వార్డు సభ్యులు బానోత్ లలిత కవి నాయక్, గణేష్ నాయక్, రవీందర్ నాయక్ ,కొత్త స్వామి , నరేష్ నాయక్, శ్రీను నాయక్ పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా రోడ్డు.. అదుపు తప్పితే అంతే

**ఆత్మకూర్(ఎం) ఆగస్టు 16(విజన్ ఆంధ్ర)**



పల్లెర్ల నుండి మోత్కూర్ వెళ్లే రోడ్డు మోరి దగ్గర అదుపు తప్పితే అంతే అన్నట్టు ఉంది రోడ్డు పరిశీలించిన వార్డు మెంబర్ లోడి మణికాంత్ తెలంగాణ ఉద్యమ కారులు లోడి నరేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లెర్ల నుండి మోత్కూర్ వరకు స్కూల్ బస్సులు మరియు రైతులు ద్విచక్ర వాహనలపై వెళ్తుంటారు ఇక్కడ రోడ్డు కాల్వ పక్కనే ప్రమాదకరంగా ఉంది అధికారులు తక్షణమే రక్షణ బరికెట్లు గాని రోడ్డు మరమ్మతులు చేసి ఆక్సిడెంట్ కాకుండా ప్రమాదం నుండి రక్షించే చర్యలు తీసుకోవాలని వారు అన్నారు.

## విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేసిన పూర్వ విద్యార్థులు

**మునుగోడు, ఆగస్టు 16(విజన్ ఆంధ్ర)**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2026 పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, పాఠశాల 2001-02 బ్యాచ్ పూర్వ విద్యార్థులు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు,ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు,మొదటి స్థానంలో నిలిచిన యంపల్ల దీక్ష 10 వేల రూపాయలు,ద్వితీయ స్థానంలో నిలిచిన బీమనపల్లి ఐష్ కు 5 వేల రూ దోటి గీత 5 వేల రూలు,తృతీయ స్థానంలో నిలిచిన కృష్ణవేణి కి 3 వేల రూలు ,ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్, పాఠశాల సీనియర్ పూర్వ ఉపాధ్యాయులు నల్లి నిరంజన్ హాజరై, పూర్వ విద్యార్థుల చేతుల మీదుగా విద్యార్థులకు నగదు పురస్కారాలను అందించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ.చదువుకున్న పాఠశాలను గుర్తుంచుకుని, ప్రస్తుత విద్యార్థులను ప్రోత్సహించేందుకు పూర్వ విద్యార్థులు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు.సీనియర్ పూర్వ ఉపాధ్యాయులు నల్లి నిరంజన్ తెలిపారు.విద్యార్థులు ఈ ప్రోత్సాహాన్ని స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో. ప్రధానోపాధ్యాయులు బాలప్రసాద్,పాఠశాల చైర్మెన్ ఎల్లమ్మ 2001-02 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్,కూరెళ్ళ జ్ఞానేశ్వర్,ముచ్చపోతుల రవి,బొల్లు సైదులు,జీడిమెట్ల రవీందర్,నారగోని శ్రీశైలం,ముచ్చపోతుల శ్రవణ్,చేనేత సంఘం డైరెక్టర్ బొల్ల చంద్రకళ,వార్డు సభ్యులు బీమనపల్లి ప్రవళిక,నారగోని అనూష,ఉపాధ్యాయులు కునూరెడ్డి సత్తిరెడ్డి, రత్నయ్య,బాబురావు,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు, తదితరులు, పాల్గొన్నారు.

## 23 సంవత్సరాలలో 117 సార్లు రక్తదానం

**రాజాపేట ఆగస్టు 16 విజన్ ఆంధ్ర:**



మండలంలోని నెమిల గ్రామానికి చెందిన మేక వెంకటేశ్వర రెడ్డి అరుదైన గుర్తింపు సాధించాడు. 23 సంవత్సరాలలో 117 సార్లు రక్తదానం చేసినందుకు గాను 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిల చేతుల మీదుగా ప్రశంసా పత్రము అందుకున్నారు.

## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న గోలి పింగల్ రెడ్డి

**బీబీనగర్, ఆగస్టు 16 (విజన్ ఆంధ్ర)**



బీబీనగర్ గ్రామానికి చెందిన కుశంగుల శంకర్ కుమారుడు కుశంగుల మల్లేష్ నిశ్చితార్థం వేడుకకు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ , గోలి సంతోష్ రెడ్డి,ఎండీ అక్బర్, దేవరుపల శ్రీధర్, ఎండీ మొయిన్, పొట్ట నవీన్, ఎండీ అస్లాం బషీత్ అలీ, పంజాల సాధనంద్, గోరుకంటి నరేష్,మొహమ్మద్ జంగిర్, టాంటం రాజు, గోరుకంటి మహేష్, దేవరుపల రాజశేఖర్, కుశంగుల రాము, ంఎ షోయబ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఓ రవికి కలెక్టర్ ప్రశంసా పత్రం

**పెన్‌పహాడ్, ఆగస్టు 16 (విజన్ ఆంధ్ర):**



ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ఉత్తమ సేవలు అందించిన ఉపాధి హామీ పథకం ( వి బి జి రామ్ జి ) పెన్‌పహాడ్ మండల ఏపీఓ రవి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ తేజస్ నందులాల్ ఈ అవార్డును అందజేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేసినందుకు రవి కృషిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజాసేవయే పరమావధిగా పనిచేయాలని, ఈ గుర్తింపు ఇతరులకు స్ఫూర్తినిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఇంటలిజెన్స్ ఫీల్డ్ ఆఫీసర్ నాగార్జున

**రాజాపేట, ఆగస్టు 16 విజన్ ఆంధ్ర:**



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ అవార్డును ఇంటలిజెన్స్ ఫీల్డ్ ఆఫీసర్ కె. నాగార్జున అందుకున్నారు. ఆయన వృత్తి పరంగా చేస్తున్న సేవలను కొనియాడుతూ ప్రశంసా పత్రంతో అభినందించారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్, కలెక్టర్ అనురాగ జయంతి, భువనగిరి ఎమ్మెల్యే చామల కిరణ్ కుమార్ రెడ్డి, అదనపు కలెక్టర్ భాస్కరరావు ఇతర జిల్లా అధికారుల సమక్షంలో ప్రశంసా పత్రం అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా నాగార్జునను జర్నలిస్టులు ప్రజాప్రతినిధులు నాయకులు పలువురు పెద్దలు అభినందించారు.

## పజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకే ప్రజావాణి

**మేళ్లచెరువు, ఆగస్టు 6:( విజన్ ఆంధ్ర )**

మండల వ్యాప్తంగా ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యలను త్వరితగ ̆తిన పరిష్కరించేందుకే తెలంగాణ ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమం మొదలు పెట్టిందని మేళ్లచెరువు ఎంపీడీవో అస్గర్ అలీ తెలియజే శారు. ఈ సందర్భంగా మాట్లాడు తూమేళ్లచెరువు మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ప్రతి సోమవారంజరిగే'ప్రజావాణి': కార్య క్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశాలు జారీ చేశారు .ప్రజల సమస్యలను త్వరిత గతిన పరిష్కరించేందుకు గాను మండల స్థాయిలో ప్రతి సోమవారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నాం 1:00 గంట వరకు మేళ్లచెరువు మండల ప్రజా పరిషత్ ఎం.ఎ ీ డీవో కార్యాలయంలో 'ప్రజావాణి' కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలి పారు. మండల పరిధిలోని తహశీల్దార్, మండల పంచాయతీ అధికారి, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, విద్యా, వైద్య , ఐసీడీఎస్, సంక్షేమ, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్ తదితర అన్ని శాఖల అధికారులు ప్రతి సోమవారం స్వయంగా హాజరుకావాలి. ప్రజల నుండి స్వీకరించిన అర్జీల ను పరిశీలించి, వెంటనే ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేసి, దరఖాస్తు దారులకు రసీదు అందజేయాలని శాఖల వారీగా వచ్చిన సమస్యలపై తక్షణ మే స్పందించి, ప్రభుత్వం నిర్దేశించిన కాలపరిమితిలోగా పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఈ కార్యక్రమానికి అత్యంత ప్రా ధా న్యత ఇస్తున్నందున, అధికారులెవరూ గైర్హాజరు కాకుండా సమ యపాలన పాటిస్తూ 'ప్రజావాణి'ని విజయవంతం చేయాలని కోరారు.

## చదువుకున్న పాఠశాల పై మమకారం

**రాజాపేట, ఆగస్టు 16 విజన్ ఆంధ్ర:**




విద్యాబుద్ధులు, క్రమశిక్షణ నేర్చుకున్న పాఠశాలపై ఉన్న ప్రేమ, అభిమానంతో క్రీడల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను నీరటి బాల నరసయ్య ( కరాటే బాలు ) అందజేసి తన ఔదార్యాన్ని క్రీడల పై ఉన్న ప్రేమను, చదువుకున్న పాఠశాల పై మమకారాన్ని చాటుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని క్రీడల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాజాపేట బాలికల ఉన్నత పాఠశాలలో తన స్వంత ఖర్చు తో పూర్వ విద్యార్థి రేణికుంట గ్రామానికి చెందిన నీరటి బాల నరసయ్య అందించారు.. ఈకార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు కిరణ్, మాదివిలత, పడమటి అనురాధ, జానకి, సరిత, అండాలు, వ్యాయమ ఉపాధ్యాయురాలు ఇమ్మడి శిరీష, వివిధ పార్టీల నాయకులు పెద్దలు ప్రజాప్రతినిధులు పేరెంట్స్ పాల్గొని కరాటే బాల నర్సయ్యనుఅభినందించారు .దాత కరాటే బాలరాజుకి కృతజ్ఞతలు తెలిపారు.

## మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**తుంగతుర్తి ఆగస్టు 16 (విజన్ ఆంధ్ర)**



తిరుమలగిరి మండలం చింతకుంట తండా గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ సోడా ప్రవీణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. వారి చిత్రపటానికి తుంగతుర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరమశించారు. మృతి చెందడం పార్టీకి తీరని లోటు అని అన్నారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. అనంతరం తిరుమలగిరి మున్సిపాలిటీపరిధిలోని 4వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ నాయకులు గిలకత్తుల నవీన్ గౌడ్ తండ్రి గిలకత్తుల ఉప్పలమల్లయ్య ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగారెడ్డి పాలెంలో ముత్యాలమ్మ తల్లి బోనాల జాతర

**పెన్ పహాడ్, ఆగస్టు 16 ( విజన్ ఆంధ్ర )**



మండలంలోని సింగారెడ్డి పాలెం గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ తల్లి బోనాల మహోత్సవం భక్తిశ్రద్ధలతో, అంబరాన్నంటే సంబరాల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. గ్రామ సర్పంచ్ ఒగ్గు కిరణ్ కుమార్ స్వయంగా ముందంజలో ఉండి నడిపించిన ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో భక్తులు పోటెత్తారు. గ్రామ ఆడపడుచులు సాంప్రదాయ దుస్తులలో నూతన కుండలను పసుపు, కుంకుమ, వేప ఆకులతో అలంకరించి, జ్యోతులు వెలిగించి, బోనాలను నెత్తిన ఎత్తుకుని భక్తిశ్రద్ధలతో ఆలయానికి తరలివచ్చారు. డీజే పాటల హోరు, డప్పు చప్పుళ్ల మోత, పోతురాజుల వీరంగాలు మరియు శివసత్తుల పూనకాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడింది. సర్పంచ్ ఒగ్గు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో అమ్మవారికి భక్తితో బోనాలు సమర్పించి, గ్రామం పాడిపంటలతో వర్ధిల్లాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉత్సవాన్ని గ్రాండ్ సక్సెస్ చేశారు.

## ఘనంగా బోనాల పండుగ

**తుంగతుర్తి , ఆగస్టు 16( విజన్ ఆంధ్ర ):**



మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలను సిద్ధం చేసుకుని, డప్పు వాయిద్యాలు, శివసత్తుల ,పూనకాల నడుమ ఊరేగింపుగా తరలివెళ్లారు. ఊరు,ఊరంతా పండుగ వాతావరణం సంతరించుకుంది. అనంతరం ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి బోనాలను సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. గ్రామం చల్లగా ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు , గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముత్యాలమ్మతల్లి ఊరేంగింపులో మాజీ ఎమ్మెల్యే

**రామన్నపేట, ఆగష్టు 16(విజన్ ఆంధ్ర )**



మండలంలోని ఇంద్రపాల్ నగరం గ్రామంలో నిర్వహించిన శ్రీ ఇంద్రపాల్ ముత్యాలమ్మ తల్లి ఊరేగింపు కార్యక్రమంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం, ఆయన దాతల సహకారంతో నిర్మించిన నూతన వసతి గృహాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా, చిరుమర్తిలింగయ్య మాట్లాడుతూ,అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతికుటుంబం సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఆయన ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో, బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు,బందెల రాములు, పోశబోయిన మల్లేశం,ఇంద్రపాల్ నగరం గ్రామ సర్పంచ్ గర్ధాసు విక్రమ్, బోగారం గ్రామ సర్పంచ్ కూనూరుసాయికుమార్ గౌడ్, బి ఆర్ ఎస్ నాయకులు, బద్దులరమేష్,చిన్నపాకశ్రీనువాస్, మందడి సాగర్ రెడ్డి, ఉప సర్పంచ్, నల్ల జయసుధస్వామి, రవ్వనర్సింహ,మంటి లింగస్వామి, వరికుప్పల స్వామి, రాస వెంకటేశ్వర్లు,యాదయ్య, దశరథ, రమేష్, శ్రీకాంత్, సాయి భాస్కర్, వెంకన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులుకు అండగా ఉంటా...

**తిరుమలగిరి ఆగస్టు 16 (విజన్ ఆంధ్ర)**



తిరుమలగిరి మండల కేంద్రంలో ఆదివారం తుంగతుర్తి మాజీ శాసన సభ్యులు గాదరి కిశోర్ కుమార్ ని ఇటీవల చేనేత సహకార సంఘం నూతన అధ్యక్షులు,పాలకమండలి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ మాట్లాడుతూ... చేనేత రంగం అభివృద్ధికి, కార్మికుల శ్రేయస్సుకు, చేనేత సహకార సంఘం పురోగతికి నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన చేనేత సహకార సంఘం పాలకమండలి సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. మిమ్మల్ని గెలిపించిన చేనేత సహకార సంఘ సభ్యుల నమ్మకాన్ని నిలబెట్టుకుని అభివృద్ధి పథంలో సంఘాన్ని తీసుకుపోవాల్సిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్, మాజీ గ్రంథాలయ చైర్మన్మోడేపు సురేందర్, కో ఆప్షన్ నెంబర్ మోడేపు పద్మవీరయ్య, బిఆర్ఎస్ జిల్లా నాయకులు మహేశ్వరం సందీప్ నేత, మాలిపురం పద్మశాలి సంఘం కుల పెద్దలు మద్దూరి వెంకన్న,మద్దూరి శంకరయ్య, చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు ఏలే అంజయ్య, కార్యదర్శి చింతకింది సోమనారాయణ కోశాధికారి ఎలే మల్లయ్య డైరెక్టర్లు మద్దూరి శేషగిరి చింతకింది యాదగిరి ఏలే శ్రీనివాస్ మద్దూరి విజయఉమేష్ తుమ్మ కళావతిచంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సునీత మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**యాదగిరిగుట్ట, ఆగస్టు 16 (విజన్ఆంధ్ర)**



ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం యాదగిరిగుట్టలో ఘనంగా నిర్వహించారు.తొలుత కుటుంబ సభ్యులతో కలిసి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా, ఆలయ ఈవో భవాని శంకర్ లడ్డూ ప్రసాదం అందజేశారు.అనంతరం కొండకింద వైకుంఠ ద్వారం వద్ద బీఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన వేడుకల్లో సునీత మహేందర్‌రెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం యాదగిరిగుట్ట ప్రధాన రహదారిపై నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్నారు. బాణసంచా కాలుస్తూ, ఆటపాటలతో బీఆర్ఎస్ శ్రేణులు సందడి చేశాయి. వంగపల్లి గ్రామంలోని ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన వేడుకల్లోనూ ఆమె పాల్గొన్నారు.ఆలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సునీత మహేందర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్‌లు కట్ చేయించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. నాయకులు, కార్యకర్తల భారీ హాజరుతో వేడుకలు సందడిగా సాగాయి.మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కేటీఆర్ ప్రత్యేక లేఖను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

## ఘనంగా బోనాల పండుగ

**తుంగతుర్తి,ఆగస్టు 16 (విజన్ ఆంధ్ర);**



మండల కేంద్రంలోని అన్నారం గ్రామంలో బోనాల పండుగ మహోత్సవాన్ని గ్రామస్తులు అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు గ్రామంలోని మహిళలు సాంప్రదాయబద్ధంగా అలంకరించిన బోనాలను నెత్తిన పెట్టుకొని భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఆలయానికి తరలి వెళ్లారు .ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి బోనాలు సమర్పించి ,మొక్కులు చెల్లించుకున్నారు బోనాల ఊరేగింపులో డప్పు వాయిద్యాలతో , శివసత్తులతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు.మహిళలు ,భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని భక్తులు కోరుకున్నారు.

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన చిరుమర్తి

**రామన్నపేట, ఆగష్టు 16 (విజన్ ఆంధ్ర )**



మండలంలోని జనంపల్లి గ్రామానికి చెందిన సింగం.మల్లేశం కుమారుడి వివాహానికి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో బి ఆర్ ఎస్ మాజీ మండల అధ్యక్షులు బందెలరాములు, పోషబోయిన మల్లేశం, మాజీ సర్పంచ్ రేఖా యాదయ్య, నాయకులు మిర్యాల మల్లేశం పాల్గొన్నారు.

# వినియోగంలోకి గరిడేపల్లి ఆర్టీసీ బస్ స్టేషన్

**బస్టాండ్ లోకి వస్తున్న బస్సులు**

**ప్రయాణికులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి**

**బస్టాండ్ లోకి అన్ని బస్సులు వచ్చేలా అధికారులు చూడాలి**

**బస్టాండ్లో కంట్రోలర్ ను ఏర్పాటు చేయాలంటున్న ప్రయాణీకులు**

**గరిడేపల్లి, ఆగస్ట్ 16 విజన్ ఆంధ్ర**



మండల కేంద్రమైన గరిడేపల్లిలోని ఆర్టీసీ బస్ స్టేషన్ ఎట్టకేలకు వినియోగంలోకి వచ్చింది. మండల కేంద్రమైన గరిడేపల్లికి నడిబొడ్డులో ఉన్న ఆర్టీసీ బస్ స్టేషన్ కొంతకాలంగా నిరుపయోగంగా ఉంది. ఇటీవల రాష్ట్రం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చొరవ తీసుకొని నియోజకవర్గం లోని అన్ని బస్ స్టేషన్లను వినియోగంలోకి తేవాలంటూ ఆదేశించడంతో ఆర్టీసీ అధికారులు రంగంలో దిగి బస్ స్టేషన్లను వినియోగంలోకి తీసుకొస్తున్నారు. దీంతో గత నాలుగు రోజులుగా ఆర్టీసీ అధికారులు బస్టాండ్ లోకి బస్సులను అనుమతించడంతో బస్టాండ్ వినియోగంలోకి వచ్చింది. అయినప్పటికీ కొంతమంది బస్సు డ్రైవర్లు నిర్లక్ష్యంతో బస్సులను బస్టాండ్ లోకి రాకుండా వెళ్ళిపోతుండంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ఆర్టీసీ బస్సులు బస్టాండ్ లోకి రాకుండా వెళ్తున్నాం పట్ల ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ అధికారులు చొరవ చూపి అన్ని ఆర్టీసీ బస్సులను గరిడేపల్లి బస్టాండ్ లోకి వెళ్లే విధంగా చర్యలు తీసుకొని ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు. గతంలో పోలీస్ స్టేషన్ సమీపంలో బస్సులు ఆగుతున్నడంతో ట్రాఫిక్ జామ్ విపరీతంగా జరిగేది, అంతేకాకుండా బస్సుల కోసం వేచి చూసే ప్రయాణికులకు నిలువ నీడ లేకపోవడంతో అక్కడ ఉన్న దుకాణాల వెంట పడిగాపులు కావాల్సి వచ్చేది. బాగా ఎండ కాచిన, వర్షం వచ్చిన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం బస్టాండ్ ను వినియోగంలోకి తేవడంతో ప్రయాణికులు ఇబ్బందులు తొలగిపోయాయి. బస్టాండ్లో కూర్చునేందుకు స్థలం బస్టాండ్ ఆవరణ విశాలంగా ఉండటం, పెద్ద పెద్ద చెట్లు ఉండటంతో ప్రయాణికులు ఎండ వచ్చినా, వర్షం వచ్చినా ఇబ్బందులు లేవు.

**రెండు వైపుల బస్సులు వచ్చే విధంగా చూడాలి**

మండల కేంద్రమైన గరిడేపల్లి లో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఇటీవల నిర్మించిన నాలుగు లైన్ల రోడ్డు కారణంగా ఒకవైపు వెళ్లే బస్సులు మాత్రమే బస్టాండ్ లోకి వచ్చే అవకాశం ఉంది, కోదాడ నుంచి మిర్యాలగూడ వైపు వెళ్లే బస్సులు బస్టాండ్ లోకి రావడం లేదు. ఫోర్ వే రోడ్డు నిర్మించే సమయంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద బస్సులు వెళ్లేందుకు యూటర్న్ వదిలివేయాల్సి ఉండగా ఎన్ హెచ్ 167 నిర్మించే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఒకవైపు మాత్రమే యూటర్న్ ఉంచి, మరోవైపు మధ్యలో రైలింగ్ ఏర్పాటు చేశారు. దీంతో మిర్యాలగూడ వైపు వెళ్లే బస్సులు బస్టాండ్ లోనికి రాలేకపోతున్నాయి. దీనిని ఆర్టీసీ అధికారులు దృష్టిలో పెట్టుకొని ఎన్ హెచ్ 167 అధికారులతో చర్చించి బస్సులు వెళ్లే విధంగా మధ్యలో ఉన్న డివైడర్ను తొలగించాలని ప్రయాణికులు, మండల ప్రజలు కోరుతున్నారు.

**మూత్రశాలలు, మరుగుదొడ్లు ఏర్పాలుచేయాలి**

ఆర్టీసీ బస్ స్టేషన్ లో ప్రయాణికులకు టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, ప్రధానంగా మహిళలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మూత్రశాలలు, మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. బస్టాండ్ ఆవరణలో బస్సులు ఆగే ప్రాంతంలో సిసి రోడ్డును ఏర్పాటు చేస్తే శాశ్వతంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా బస్సులు నిలిపే అవకాశం ఉంటుందని, ప్రస్తుతం మరం, కంకరతో ఆవరణను బాగు చేయడంతో వర్షం బాగా కురిసిన సమయంలో గుంతలు, వర్షపు నీరు ఆగుతుందని ప్రయాణికులు తెలిపారు. బస్సులు నిలిపే ప్రాంతమంతా సీసీ రోడ్డు నిర్మిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించి బస్టాండ్ లో కనీస సౌకర్యాలు ఏర్పాటుకు కృషి చేయాలని మండల ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

**అన్ని బస్సులు వచ్చే విధంగా చర్యలు..**

అన్ని బస్సులు బస్ స్టేషన్ ఆవరణలోకి వచ్చే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని డిపో మేనేజర్ హామీ ఇచ్చారు. ఇప్పటికే బస్సు డ్రైవర్లందరికీ గరిడేపల్లి బస్ స్టేషన్ లోకి వెళ్లి ప్రయాణికులను ఎక్కించుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా బస్టాండ్ లోకి వెళ్ల కుం డా నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రయాణికులకు ఇబ్బంది కలిగే విధంగా ఆర్టీసీ బస్సులు వ్యవహరిస్తే తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

**ప్రయాణికులు సహకరించాలి:గరిడేపల్లి ఎస్సై**

మండల కేంద్రమైన గరిడేపల్లి లో ఆర్టీసీ బస్ స్టేషన్ ప్రారంభమైంది కాబట్టి ఇకనుంచి పోలీస్ స్టేషన్ వద్ద ఆర్టీసీ బస్సులు ఆపవద్దని గరిడేపల్లి ఎస్సై శ్రీకాంత్ గౌడ్ కోరారు. ప్రయాణికులంతా బస్టాండ్ లోకి వెళ్లి బస్సులు ఎక్కాలని ఆయన సూచించారు. పోలీస్ స్టేషన్ సమీపంలో రోడ్డుపై బస్సులు ఆగటంతో నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతుందని దీంతో వాహన రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్న విషయాన్ని ఆయన తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రయాణికులు ప్రజలు సహకరించి వినియోగంలోకి వచ్చిన ఆర్టీసీ బస్టాండ్ లోకి వెళ్లి బస్సులు ఎక్కాలని ఆయన కోరారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్లు, సిబ్బంది పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు.

# విషమంగా చంద్రయ్య ఆరోగ్యం..ఐసీయూ లో కొనసాగుతున్న చికిత్స

**యాసిడ్ ఇవ్వలేదు అంటున్న సూపరింటెండెంట్**

**గొంతు, కడుపు కాలిపోయింది అంటున్న కుటుంబసభ్యులు**

**మర్రిగూడ,ఆగస్టు 16(విజన్ ఆంధ్ర):**

మర్రిగూడ 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో మందుల బిళ్ళలు వేసుకునేందుకు నీళ్లు అడిగితే యాసిడ్ ఇచ్చారనే ఘటన జిల్లా వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా అస్వస్థతకు గురైన మర్రిగూడెం మండల కేంద్రానికి చెందిన 60 ఏళ్ల వృద్ధుడు కురిమిళ్ళ చంద్రయ్య ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి ఐసీయూ లో మృత్యువుతో పోరాడుతున్నారు. కుటుంబ సభ్యుల సమాచారం ప్రకారం శనివారం చంద్రయ్యకు అత్యవసర శస్త్రచికిత్స పూర్తి చేశారు. "ఆయన ఆరోగ్య పరిస్థితి ఇప్పుడే చెప్పలేము.గొంతు, అన్నవాహిక,కడుపు తీవ్రంగా దెబ్బతిన్నాయి" అని వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఈ దారుణ ఘటనపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.శంకర్ నాయక్ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. "యాసిడ్ ఇచ్చారనేది అవాస్తవం. చంద్రయ్య మందులు వేసుకున్నాక శరీరం సహకరించకనే అస్వస్థతకు గురయ్యారు" అని ఆయన చెప్పారు.అయితే ఆసుపత్రి యాజమాన్యం వాదనపై స్థానికులు, బాధిత కుటుంబం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**నిజానిజాలు తేల్చాల్సిన స్థానంలో ఉండి దాటవేత?**

బాధ్యతాయుతమైన పదవిలో ఉండి నిష్పక్షపాతంగా విచారణ జరిపించాల్సిన సూపరింటెండెంట్, బాధితుడి ఆరోగ్యంపైనే సందేహాలు వ్యక్తం చేయడం ఎంతవరకు సమంజసం?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**బాధిత కుటుంబం ఆవేదన కఠిన చర్యలు డిమాండ్..**

ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం వల్లే మా నాన్న ప్రాణాపాయ స్థితికి చేరుకున్నారు" అని చంద్రయ్య కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. నీళ్లకు బదులు యాసిడ్ ఇచ్చి ప్రాణాలతో చెలగాటమాడారు.





బాధ్యులైన సిబ్బందిపై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి" అని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా బాధిత కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం,చంద్రయ్యకు జీవితాంతం ఉచిత వైద్యం అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**ఉన్నతాధికారుల విచారణకు డిమాండ్..**

ఈ ఘటనపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు వెంటనే రంగంలోకి దిగి సమగ్ర విచారణ జరిపి నిజాలను బయటకు తీయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి."ఒక ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి ఘటన జరగడం దారుణం.దీనిపై మూకుమ్మడి కమిటీ వేసి 7 రోజుల్లో నివేదిక ఇప్పించాలి" అని వారు కోరుతున్నారు.ఇప్పటివరకు ఈ ఘటనపై పోలీసు కేసు నమోదు కాలేదు. జిల్లా కలెక్టర్,డి ఎం హెచ్‌ఓ ఈ ఘటనపై స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ఒకవైపు బాధితుడు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుంటే, మరోవైపు ఆసుపత్రి యాజమాన్యం బాధ్యత నుండి తప్పించుకోవడానికి ప్రయత్నించడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమవుతోంది. ఈ ఘటనపై నిజానిజాలు బయటకు వచ్చి బాధితుడికి న్యాయం జరగాల్సిన అవసరం ఉంది.

## ఊరూరా జాతరలా సాగిన బోనాల పండుగ

**నూతనకల్, ఆగస్టు 16 (విజన్ ఆంధ్ర)**



మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఆదివారం గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ తల్లి పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఊరూరా బోనాల పండుగ ఒక జాతరలా కొనసాగింది.ఈ సందర్భంగా అమ్మ వారికి బోనాలను తయారు చేసి నైవేద్యం వండి ఇండ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహిళలు బోనాలను ఎత్తుకొని ఊరేగింపుగా ఉయ్యాలలు ఊగుతూ, నృత్యా లు, భజనలు చేస్తూ, కోలాటాల నడుమ భాజా భజంత్రీలతో ఆలయా లకు చేరుకున్నారు. అమ్మవారికి వస్త్రాలను సమర్పించి బోనాలను చెల్లించి పూజలు నిర్వహించారు. అనంతరం పోతరాజుకు కోడి పుంజులను, యాటపోతులను బలిహరణ చేసి తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఎర్ర పహాడ్ గ్రామంలో ప్రత్యేకించి శనివారం రాత్రి బోనాలను అమ్మవారికి సమర్పించి రాత్రంతా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజల నిర్వహణ అనంతరం పురాణ గాథలను తెలియజేసే కథలను చెప్పి బోనాలను చెల్లించడం ఇక్కడ ఆనవాయితీగా కొనసాగుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ పండుగ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు , ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..

**నూతనకల్, ఆగస్టు 16 (విజన్ ఆంధ్ర)**



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ స్థాయిలో నెలకొని ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో నేడు (సోమవారం) మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సునీత ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 23 శాఖలకు సంబంధించిన అధికారులతో ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి1:00 గంట వరకు ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి అధికారులందరూ సమయపాలన పాటించి హాజరు కావలసిందిగా కోరారు. మండల ప్రజలు తమ సమస్యలను వివరించడానికి గల ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## గ్రామాల్లో ఘనంగా బోనాల పండుగ

**గుండాల ఆగస్టు 16(విజన్ ఆంధ్ర):**



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను గ్రామీణ ప్రాంతాల్లో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలను అలంకరించి అమ్మవారికి సమర్పించారు.అమ్మవారి ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, ఎడ్ల బండ్ల ఊరేగింపు, మహిళల బోనాల ఊరేగింపులతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. కుటుంబ సభ్యులతో కలిసి భక్తులు అమ్మవారిని దర్శిం చుకుని మొక్కులు చెల్లించుకున్నారు.పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు, పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.తెలంగాణ పల్లె సంస్కృతి, భక్తి సంప్రదాయాలకు బోనాల పండుగ అద్దం పడుతుందని స్థానికులు పేర్కొన్నారు.

# ఒంటరి మహిళలపై వివక్ష తగదు

## పెన్షన్ దరఖాస్తుదారులకు ధృవీకరణలో జాప్యం తగదు

**మిర్యాలగూడ, ఆగస్టు 16, ( విజన్ ఆంధ్ర ):**

అయినవారిని కోల్పోయి.. ఒంటరితనంతో బ్రతుకు భారమై... జీవిస్తున్న మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న చేయూత పథకం 'పెన్షన్' ను అందించడంలో జాగు చేయకుండా అధికారులు నిర్లక్ష్యం వీడి దరఖాస్తుదారులకు ద్రువీకరణ పత్ర మంద చేయాలని మిర్యాలగూడ పట్టణ బి ఆర్ ఎస్ నాయకులుకోరారు.ఆదివారం స్థానికంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లోపలువురునాయకులు మాట్లాడుతూ మిర్యాల గూడ నియోజకవర్గ పరిధిలో ఒంటరి మహిళా పెన్షన్‌కు అర్హులైన దంఖాస్తుదారులకు తహశీల్దార్ ధృవీకరణ పత్రాలు సకాలంలో జారీ చేయకపోవడంవల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒంటరి మహిళా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న అనేక మంది మహిళల కు అవసరమైన తహశీల్దార్ ధృవీకరణ పత్రాలు అందక పోవడం తో తమ దరఖాస్తుల పరిస్థితి ఏమిటో తెలియక అయోమయానికి గురవుతున్నారన్నారు. భర్తను కోల్పోయిన లేదా కుటుంబానికి దూరంగా ఒంటరిగా జీవిస్తున్న మహిళలకు ప్రభుత్వ పెన్షన్ ఎంతో కీలకమైన ఆర్థిక సహాయమన్నారు. ఈ పరిస్థితుల్లో అధికారుల నిర్లక్ష్యం లేదాధృవీకరణ ప్రక్రియలోజాప్యం కారణంగాఅర్హులైన మహిళలుసంక్షేమ పథకానికి దూరం కాకూడదన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని సంబంధిత తహశీల్దార్లకు నల్లగొండ జిల్లా కలెక్టర్ వెంటనే ఆదేశాలు జారీ చేసి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులనుపరిశీలించి అర్హులైన ఒంటరి మహిళలకు ధృవీకరణ పత్రాలను తక్షణమే జారీ చేయించాలని బిఆర్ఎస్ పట్టణ కమిటీ డిమాండ్ చేసింది.అలాగే అర్హత కలిగిన ప్రతి ఒంటరి మహిళకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పెన్షన్ అందేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే బాధిత మహిళల తరఫున బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలుచేపడతామని నాయకులు హెచ్చరించారు.ఈ సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి.ఇలియాస్ ఖాన్, కౌన్సిలర్లు,నాయకులు పెద్ది శ్రీనివాస్ గౌడ్, పద్మశెట్టి లక్ష్మికోటేశ్వర రావు, తీరంశెట్టి సీతాకోటేశ్వర రావు,పునాతిలక్ష్మీనారాయణ, దీపిక విజయ్, జానకమ్మ దుర్గాప్రసాద్, లావుడి అరుణ సుధాకర్, సందేషి రజిని అంజన్ రాజు, మర్రి అంజిబాబు,తిరుమలగిరి వజ్రం, వడ్డేపల్లి శ్రీనివాస్, జన్నపాల సునీత కిరణ్, యర్రమల్ల దినేష్, గంగుల బిక్షం యాదవ్, భూక్య రాంబాబు, ఆయిల వెంకన్న, ఎనుగంటి తిరుపతయ్యనాయుడు, వల్లపట్ల వినోద్, కందగట్ల అశోక్, పందిరి వేణు, నునే రవికుమార్, కంచర్కుంట్ల దయాకర్ రెడ్డి,నేరెళ్ళ శివ ఉన్నారు.




## జపాన్ పర్యటనకు ఉపాధ్యాయుడు చారుగుండ్ల రాజశేఖర్ ఎంపిక


**గరిడేపల్లి, ఆగస్టు 16 విజన్ ఆంధ్ర**



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అంతర్జాతీయ ఎక్స్‌పోజర్ పర్యటనకు ఉపాధ్యాయుడు చారుగుండ్ల రాజశేఖర్ ఎంపికయ్యారు. జపాన్‌లోని విద్యా విధానం, ఆధునిక సాంకేతికత, క్రమశిక్షణ, నైపుణ్యాభివృద్ధి, విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించే విధానాలను ఆయన అధ్యయనం చేయనున్నారు. జపాన్ విద్యా విధానంలోని ఉత్తమ పద్ధతులను పరిశీలించి, తెలంగాణ విద్యా వ్యవస్థకు అన్వయించగల అంశాలను గుర్తించ డం పర్యటన ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన, విద్యార్థుల్లో సమస్య పరిష్కార నైపుణ్యాలు, సామాజిక బాధ్యత పెంపొందించేందుకు ఈ అనుభవం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.రాజశేఖర్ ఎంపికపై యుటిఎఫ్, పిఆర్టియు, ఎస్టియు నాయకులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. జపాన్ పర్యటన విజయవంతమై, అక్కడ పొందే విజ్ఞానం తెలంగాణ విద్యా ప్రగతికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు.

## లీడ్ ఇండియా ఫౌండేషన్ సర్టిఫైడ్ ట్రైనర్‌గా అంజిరెడ్డి గూడూరు ఎంపిక

**నార్కట్ పల్లి, ఆగస్టు 16(విజన్ ఆంధ్ర ):**



లీడ్ ఇండియా ఫౌండేషన్ సర్టిఫైడ్ ట్రైనర్‌గా నార్కెట్‌పల్లికి చెందిన అంజిరెడ్డి గూడూరు ఎంపికయ్యారు.లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్','టీచర్స్ ఆర్ ది ట్రాన్స్‌ఫార్మర్స్ ఆఫ్ ఇండియా' కోర్సులను ఆయన విజవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్, చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వహించిన 'సనాతన స్నాతకోత్సవం' కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ప్రొఫెసర్ సుదర్శన ఆచార్య చేతుల మీదుగా ఆయన ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు.?ఈ సందర్భంగా అంజిరెడ్డి గూడూరు మాట్లాడుతూ--- లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆశయమైన 'మిషన్ 2047 – విశ్వగురు భారత్' లక్ష్య సాధన కోసం, సమాజ పురోగతికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో లీడ్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు, సభ్యులు కొండల్ పులి, రాకేష్, సరళ, వీరవెల్లి శ్రీలత, సంధ్య, శృతి, విజయ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## 18న సర్వాయి పాపన్న విగ్రహా ప్రతిష్ట

**రాజాపేట ఆగస్టు 16 విజన్ ఆంధ్ర:**



ఈనెల 18వ, తేదీ మంగళవారం రాజపేట మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ గౌడ్ 37వ జయంతి సందర్భంగా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాజపేట మండల గౌడ సంఘం గ్రామ గౌడ సంఘం సభ్యులు తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తొలి బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రలో కనుమరుగు కాకుండా భవిష్యత్తు తరాలకు కూడా తెలిసే విధంగా తమ వంతు బాధ్యతలు నిర్వర్తిస్తున్నట్లు చెప్పారు. అదే స్ఫూర్తితో బహుజన రాజ్యాధికారం కొరకు దామాషా ప్రకారం విద్యా ఉద్యోగము ఆకలి అంటరానితనం దోపిడీ లేని సమాజం కోసం నడుం బిగించడమే సర్దార్ సర్వాయి పాపన్నకు మనమిచ్చే నివాళి అన్నారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా మండల నాయకులు పాల్గొంటున్నట్లు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పాండవుల లక్ష్మణ్‌గౌడ్, రేణికుంట పి.ఎ.సి.ఎస్ చైర్మన్ కేజీకేఎస్ రాష్ట్ర సభ్యులు నమిల మహేందర్ గౌడ్, కేజీ కేఎస్ మండల కార్యదర్శి బత్తిని సత్యనారాయణ గౌడ్, కేజీ కేఎస్ ఉపాధ్యక్షులు భీమగాని గోపాల్ గౌడ్, కేజీ కే స్ రాష్ట్ర నాయకులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, నమిలే కేదార్ గౌడ్ లున్నారు.

## ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ టౌన్ అధ్యక్షునిగా ఊదరి రాకేష్ ఎన్నిక

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 16 విజన్ ఆంధ్ర**



పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ఆధ్వర్యంలో గ్రామ కమిటీల నిర్మాణం జరుగుతుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం కూడా గత 30 సంవత్సరాలుగా నిరంతరం ఉద్యమం చేసి చివరకు తమ లక్ష్యాన్ని సాధించామని ఎమ్మార్పీఎస్ నాయకులు బోయ లింగస్వామి అన్నారు.చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు లింగరెడ్డిగూడెంలో ఎమ్మార్పీఎస్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలోనూతన అధ్యక్షుడిగా ఊదరి రాకేష్,ఉపాధ్యక్షుడిగా ఆరుట్ల చందు, ప్రధాన కార్యదర్శిగా ఊదరి రాకేష్,కార్యదర్శిగా పుర్రు వంశీ,సాంస్కృతిక కార్యదర్శిగా బోదుల సాయి కుమార్ లను ఎన్నుకోవడం జరిగింది. చౌటుప్పల్ టౌన్ అధ్యక్షునిగా ఊదరి రాకేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టుల ఫోరం మండల అధ్యక్షుడు ఆరుట్ల లింగస్వామి,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోదుల లింగస్వామి, బోదుల స్వామి, బోదుల గణేష్, ఆరుట్ల చందు, పాల్గొన్నారు..

## ఆంధ్రజ్యోతి విలేకరి, ఎండి ఇబ్రహీంమృతికి సంతాపం

**రామన్నపేట, ఆగస్టు 1(విజన్ ఆంధ్ర )**



రామన్నపేట ఆంధ్ర జ్యోతి విలేకరి, ఎండి, ఇబ్రహీం శనివారం అనారోగ్యం తో మృతి చెందారు, ఈసందర్భంగా అదివారం మండల కేంద్రంలోని సుబాస్ సెంటర్ వద్ద, మండల విలేకర్లు, ఎండి, ఇబ్రహీం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు ఆర్పించివారి ఆత్మ శాంతించాలని మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో, విలేకర్లు, బూర్గు వెంకటేశం, ఏట్టేల్లి. శ్రీనివాస్, బైరబోయిన రమేష్,బోయపల్లియాదయ్య, లవనం చంద్రశేఖర్, లవనం ఉపేందర్,జినుకలశ్రీనువాస్, బత్తుల గణేష్, పాండు, నోముల శంకర్, వీరమళ్ళ రమేష్, కొరంకోండ సంతోష్ పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో భక్తుల రద్దీ..వైభవంగా నిత్యారాధనలు

**యాదగిరిగుట్ట, ఆగస్టు 16 విజన్ ఆంధ్ర**



పంచనారసింహులు కొలువై ఉన్న యాదాద్రి పుణ్యక్షేత్రంలో ఆదివారం భక్తజనుల ఆరాధన లు శాస్త్రోక్తంగా కొనసాగాయి.వరుస సెలవులుఆదివారం సెలవురోజు కావడంతో యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ పెరిగింది. ఉదయం నుంచే తమ కుటుంబ సభ్యులతో క్యూలైన్ల లో బారులు తీరిన భక్తులు..భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఆలయ మాడవీధులు,కళ్యాణకట్ట, పుష్కరిణి, వ్రత మండపం, వాహనాల పార్కింగ్, ఘాట్ రోడ్డు పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి.ధర్మ దర్శనం.రెండున్నర గంటల సమయం,ప్రత్యేక ప్రవేశ దర్శనం. గంటన్నర సమయం పడుతోంది..వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు క్షేత్రాన్ని సందర్శించి హరి, హరులను దర్శించుకున్నారు. భక్తులు తమ కుటుంబీకులతో కొండ కింద లక్ష్మీ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి, సంకల్పం చేపట్టారు. పలువురు తలనీలాలు సమర్పించారు. శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.ఆదివారం వివిధ కైంకర్యాలలో 64,77,232/- ఆదాయం సమకూరిందని ఆలయ అధికారులు తెలిపారు.